ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 21-10-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మావోయిస్టుల రహితంగా దేశాన్ని మార్చడమే తమ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. బీహార్‌లో శాసనసభ ఎన్నికల రెండో దశ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. తొలి దశ లో 121 నియోజకవర్గాలకు గాను 1314 మంది బరిలో నిలిచారు.

3. అమెరికాతో ఒప్పందం చేసుకోకుంటే నవంబర్ 1 నుంచి చైనాపై 155 శాతం సుంకాలు విధిస్తామని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు.

4. తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం హెచ్చరించింది.

**NT. PM-GOA**

మావోయిస్టుల రహితంగా దేశాన్ని మార్చడమే తమ లక్ష్య మని ప్రధాన మంత్రి నరేంద్రమోది చెప్పారు. గోవా తీరంలో నౌకాదళ సిబ్బందితో దీపావళి వేడుకలు జరుపుకున్న సందర్భంగా ప్రధాని మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేతకు తమ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందన్నారు. 11 సంవత్సరాల క్రితం నక్సల్స్ 125 జిల్లాల్లో విస్తరించి ఉండగా, ప్రస్తుతం 3 జిల్లాలకే పరిమితమయ్యార ని ఆయన చెప్పారు. వేల మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని మోదీ తెలిపారు.

**బైట్ ... మావోయిస్టులు**

ఐఎన్‌ఎస్ విక్రాంత్ పాకిస్తాన్ కు నిద్రలేని రాత్రులు మిగిల్చింద ని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో పరాక్రమం ప్రదర్శించిన త్రివిధ దళాలకు ప్రధాని ఈ సందర్భంగా సెల్యూట్ చేశారు.

**బైట్ ... ఆపరేషన్ సిందూర్**

రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధించడం అత్యవసర మని, రాబోయే సంవత్సరాల్లో రక్షణ రంగంలో అత్యధిక ఎగుమతులు చేసే దేశాల సరసన భారత్ నిలవాలని మోదీ ఆకాంక్షించారు. భారత్ లో గడిచిన దశాబ్దంలో రక్షణ ఉత్పత్తులు మూడింతలు పెరిగాయని ప్రధానమంత్రి చెప్పారు.

**బైట్ ... ప్రధానమంత్రి ఎక్స్ పోర్ట్, ప్రొడక్షన్**

2014లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి మోదీ ఏటా సరిహద్దుల్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

NSD

## PREZ KERALA VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేరళలో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నేడు శబరిమల ఆలయాన్ని సందర్శిస్తారు. తిరువనంతపురంలోని రాజ్ భవన్‌లో రేపు మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. శ్రీ నారాయణ గురు సమాధి శతాబ్ది ఉత్సవాలకు కూడా రాష్ట్రపతి హాజరవుతారు. పర్యటనలో భాగంగా పాలలోని సెయింట్ థామస్ కాలేజీలో, ఎర్నాకులంలోని సెయింట్ థెరిసా కాలేజీలో జరిగే కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొంటారు.

NSD

## BIHAR ELECTION

బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. తొలి దశ లోని మొత్తం 121 నియోజకవర్గాలకు గాను 1314 మంది బరిలో నిలిచారు. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాలకు నవంబర్ 6న మొదటి దశలో ఎన్నికలు జరుగుతాయి.

మిగిలిన 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11వ తేదీన రెండవ దశ ఎన్నికలు జరుగుతాయి.

NSD

**VAISHNAW-WAR ROOM**

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలోని రైల్వే బోర్డులోని వార్ రూమ్‌ను సందర్శించారు. పండుగ సీజన్‌లో ప్రయాణికుల కదలికలను ఆయన పరిశీలించారు. 24 గంటలు పని చేస్తున్న సిబ్బందిలో ఆత్మస్థైర్యం కలిగేలా ప్రోత్సహించారు.

NSD

**TRUMP-CHINA TARIFF**

అమెరికాతో ఒప్పందం చేసుకోకుంటే నవంబర్ 1 నుంచి చైనాపై 155 శాతం సుంకాలు విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. వైట్ హౌజ్ లో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ తో సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా ఇప్పటికే అమెరికాకు చేస్తున్న ఎగుమతులపై 55 శాతం సుంకాలు చెల్లిస్తోందని ట్రంప్ గుర్తు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో రెండు వారాల్లో దక్షిణ కొరియాలో సమావేశం కానున్నట్లు తెలిపారు. మరోవైపు, ఆస్ట్రేలియాతో అమెరికా అరుదైన ఖనిజాలు, రక్షణ రంగంలో 8.5 బిలియన్ డాలర్ల కీలక ఒప్పందం కుదుర్చుకుంది. అల్బనీస్ తో సమావేశం సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అటు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది జనవరి నుంచి 4.8 లక్షల అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు, వీరిలో 70 శాతం మందిపై నేరారోపణలు ఉన్నాయని అమెరికా అధికారులు తెలిపారు.

NSD

**INDIAN CREW- RESCUE**

సముద్ర తీరంలో ఎల్‌పీజీని తరలిస్తున్న ఓడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం నుంచి 23 మంది భారతీయులు సురక్షితంగా బయటపడ్డారు. హూతీ దాడి వల్లే పేలుడు జరిగిందనే ఊహాగానాలను తోసిపుచ్చిన అధికారులు దీనిపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. అక్టోబర్ 18న ఒమన్ నుంచి కామెరూన్‌లోని జిబౌటికి బయలుదేరిన ఎంపీ ఫాల్కన్ అనే ఓడ అడెన్ తీరానికి రాగానే అందులో ఎల్‌పీజీ ఉండటంతో ఒక్కసారిగా మంటలు

చెలరేగాయి. గమనించిన ఈయూ నేవల్ ఫోర్స్ ఆపరేషన్ ఆస్పైడ్స్ అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టి 23 మంది భారతీయ సిబ్బందిని రక్షించారు. మరో ఇద్దరు గల్లంతు కాగా, ఇంకో వ్యక్తి మంటల్లో చిక్కుకుపోయారు. ట్యాంకర్ గ్యాస్‌తో నిండి ఉండడం , ఇంకా పేలుళ్లు జరిగే అవకాశం ఉండటంతో సమీపంలోని ఓడలన్నీ దూరంగా వెళ్లాలని ఆస్పైడ్స్ సూచించింది. మంటలు ఇంకా పెరుగుతున్నాయని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

NSD

**వాతావరణం**

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం హెచ్చరించింది. ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని , దీని ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం , వాయుగుండం ఏర్పడే అవకాశాలున్నాయని ప్రకటించింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణలో వర్షాలు కురుస్తాయని... ఈ వారమంతా ఇదే వాతావరణ పరిస్థితి ఉంటుందని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

డెస్క్

BAIG:BK NP- I 20.10.2025

**NT. PM-GOA**

Prime Minister Narendra Modi has stated that India’s defence production has tripled in the past decade, reaching 1.5 lakh crore rupees, with over 40 indigenously built warships and submarines delivered since 2014. He said, India now produces most of its defence equipment domestically, with a new warship or submarine added to the Navy every 40 days on average. Keeping up his annual tradition of celebrating Diwali with the Indian armed forces, Mr. Modi celebrated the festival of lights with the Navy personnel onboard India's first indigenous aircraft carrier, INS Vikrant, off the coast of Goa and Karwar today.

**[(null) - 2100- PM DEFENCE PRODUCTION - ]**

Mr Modi said that the extraordinary coordination among the three defence services together compelled Pakistan to surrender during Operation Sindoor. Mr Modi said that INS Vikrant is a towering symbol of Aatmanirbhar Bharat and Made in India.

**[(null) - 2100 PM MODI ON ATMANIRBHAR BHARAT - ]**

The Prime Minister also lauded the valour and determination of security forces and said it was due to that, the nation has achieved a significant milestone by eliminating Maoist terrorism.

**[(null) - 2100-PM MODI / MAOIST - ]**

In his first year as Prime Minister, Mr. Modi spent Diwali at the Siachen glacier in Ladakh with troops posted there. Last year he spent Diwali with troops stationed at Sir Creek, continuing his tradition of celebrating the festival with personnel guarding India's frontiers.

**<><>CB/AKSHIT/MAHESH CHOPADE /0045 HRS**

**SHUKLA MP-I 21.10.2025**

**PREZ - KERALA**

President Droupadi Murmu will arrive in Thiruvananthapuram today on a four-day visit to Kerala. Tomorrow, President will visit the Sabarimala Temple for darshan. On Thursday, she will unveil the statue of former President KR Narayanan at the Raj Bhavan, Thiruvananthapuram. The President will also attend the centenary celebrations of Sree Narayana Guru Samadhi. In addition, President will participate in programmes at St. Thomas College in Pala and St. Teresa's College in Ernakulam.

**CB/SMITHY M/THIRUVANANTHAPURAM/MAIL/0512**

**BIHAR ELECTIONS**

In Bihar, after the end of the deadline for withdrawal of nominations for the first phase of the Assembly elections, a total of 1,314 candidates remain in the fray for 121 assembly constituencies. In this phase, 61 candidates withdrew their nominations. A total of 1,690 candidates had filed nomination papers across 18 districts, out of which 1,375 were found valid. Polling for the first phase will be held on the 6th of next month. Meanwhile, the nomination filing deadline has now ended for the second and final phase of the Assembly elections, which covers 122 constituencies in 20 districts. The scrutiny of nomination papers will take place today, and candidates can withdraw their nominations by 23rd October.

**SHUKLA MP-II 21.10.2025**

**TRUMP-CHINA TARIFF**

US President Donald Trump has issued a strong warning to China, threatening to impose tariffs of up to 155 per cent starting the 1st of next month if a new trade deal is not reached. Speaking at the White House during a meeting with Australian Prime Minister Anthony Albanese, President Trump said China is already paying tariffs of 55 per cent on its exports to the US, and that the rate could rise sharply unless an agreement is finalized.

President Trump stated that while trade tensions remain, China has been very respectful of the US and is paying tremendous amounts of money. China's paying 55 per cent and a potential 155 per cent come 1st November, unless they make a deal, he added.

The US President confirmed he will meet Chinese President Xi Jinping in South Korea and expressed hope for a fair and mutually beneficial outcome.

Earlier, in a post on Truth Social, Trump announced an additional 100 per cent tariff on Chinese goods, effective the 1st of next month, on top of existing duties. He also revealed that export controls will be placed on all critical software starting the same day.

CB/BAIG/ANI/0426

**SHUKLA MP-II 21.10.25**

**US ILLEGAL IMMIGRANTS**

US Homeland Security Secretary Kristi Noem has said that more than 4.8 lakh undocumented illegal immigrants have been arrested nationwide since President Donald Trump took office in January. 70% of those individuals have criminal charges against them or have been convicted of those criminal charges, Noem said at a news conference in Florida.The announcement highlights the Trump administration's intensified focus on immigration enforcement during its second term, particularly targeting undocumented immigrants with criminal records. Last month, the department announced that 2 million illegal immigrants have left the US since January 20. According to a statement, the total includes around 1.6 million voluntary self-deportations and over 4 lakh formal deportations in less than 250 days.

**BIMAL/NET/0516**

**SHUKLA MP-II 21.10.2025**

**US-AUSTRALIA DEAL**

United States and Australia have signed landmark agreements worth 8.5 billion US dollars, focused on critical minerals and defence cooperation. The deals were formalized at the White House during a high-level meeting between US President Donald Trump and Australian Prime Minister Anthony Albanese. The agreements follow months of negotiations and are aimed at enhancing supply-chain security, energy independence, and military collaboration between the two allies. President Trump said the critical minerals agreement had been in the works for four to five months. A factsheet released by the White House described the Critical Minerals Framework as a 'model for supply-chain cooperation globally.' According to the document, the two governments will jointly invest over 3 billion US dollars into critical minerals projects, which together have an estimated recoverable value of 53 billion dollars. Prime Minister Albanese said 8.5 billion US dollar is in the pipeline, with 1 billion dollars in joint investment from both sides committed over the next six months for projects ready to launch. The move comes in response to China's new restrictions on the export of magnets made with rare earth materials.

CB/BAIG/ANI/SOURCES/0435